క్లుప్తంగా

దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవం

తెనాలి టౌన్: రూరల్ మండలం కఠెవరం బీసీ కాలనీలోని దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు జరిపారు. పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జుజుల వెంకటేశ్వరరావు, రాజు, బాబి, జగదీష్ పాల్గొన్నారు.

ఆలయాల్లో శివముక్కోటికి విశేష పూజలు

తెనాలి టౌన్: మారీసుపేటలోని చంద్రమౌళేశ్వరస్వామి దేవస్థానంలో శివముక్కోటి సందర్భంగా శుక్రవారం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు నాగఫణిశర్మ ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గ్రంధి శేతుమాధవరావు, సభ్యులు వరదా శేషగిరిరావు, టి.హరిప్రసాద్, అంకమ్మరాజు, పి.శశిధరలు పర్యవేక్షించారు. నాజరుపేటలోని కోదండ రామాలయంలో ధనుర్మాసం సందర్భంగా సీతారాముల వారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు జరిపారు. ఆంజనేయస్వామి వాహనంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు నరసరాజుశర్మ పాల్గొన్నారు.

ప్రముఖ రంగస్థల కళాకారుడు పరిశుద్ధరావుకు సన్మానం



తెనాలి అర్బన్: నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో శుక్రవారం తాతమ్మకల చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అనంతరం ప్రముఖ పౌరాణిక, రంగస్థల కళాకారుడు కొమ్మతోటి పరిశుద్ధరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కల్లు రాజా, శెట్టి చంద్రబాబు, అవిశా యోహాను, గంజి దుర్గాప్రసాద్, దాసరి శుభాకర్, శెట్టి నాగేశ్వరరావు, రైల్వే నాగరాజు, పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, ఎన్‌టీఆర్ జగన్, ముప్పనేని రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, దాసరి మత్తయ్య, అప్పయ్య, గద్దం యోహాను, మందరపు శ్రావణ్, నల్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామేశ్వరాలయంలో పూజలు



తెనాలి టౌన్: గంగానమ్మపేటలోని శ్రీ పర్వతవర్ధనీ సమేత శ్రీ రామేశ్వరస్వామి ఆలయం(పాతశివాలయం)లో శుక్రవారం ఆర్రుద మహోత్సవం (శివముక్కోటి) జరిపారు. జంగమ దేవరలకు(మహేశ్వరులకు) అన్నదానం చేశారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. సుమారు 200 మంది జంగమదేవరలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రమణమూర్తి, జంగమదేవర అన్నదాన సమాజం ప్రెసిడెంట్ మేడా బదరీ నారాయణరావు, సెక్రటరీ పి.వి. సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు వేమూరి సుబ్బారావు, పెండేల సుబ్బారావు, వుప్పల వరదరాజులు, యక్కల మల్యాద్రి, జంధ్యాల సుబ్రహ్మణ్యం, పెనుమూరి పవన్‌కుమార్ పాల్గొన్నారు. తొలుతగా ఆలయంలో విశేషంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జాతీయ జెండా స్థూపం ఆవిష్కరణ

తెనాలి అర్బన్: కొత్తపేటలోని మున్సిపల్ బాలురోన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ ఆధ్వర్యంలో పునఃనిర్మించిన జాతీయ జెండా స్థూపాన్ని వన్‌టౌన్ ఎస్ఐ ఉమామహేశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సి.వీరబ్రహ్మేంద్రచారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఈఎల్‌వీ అప్పారావు, సామ్రాజ్యం, హెచ్‌ఎం షేక్ మౌలాబి, పూర్వ విద్యార్థులు చుక్కా భానుప్రసాద్, బండ్లమూడి రాజేష్, ఎస్ఆర్‌కే శర్మ, పొట్టి నరేంద్ర, పెటేటి రవి పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్‌లో సంక్రాంతి సంబరాలు



తెనాలి అర్బన్: బాలాజీరావుపేటలోని నెహ్రూ నికేతన్ యూపీ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. ముత్యాల ముగ్గులు, రత్నాల రంగవల్లులు వేసి వాటిలో గొబ్బెమ్మలు పెట్టారు. భోగి మంటలు వేశారు. పిల్లలు తలపై భోగిపళ్లు వేసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ దాసరి మురళీకాంత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.గీతాకాంత్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల బండలాగుడు పోటీలు

- రెండోరోజు న్యూ కేటగిరీలో పోటీలు
- ఆరుపళ్ల కేటగిరీలో పోటీపడిన 19 జతల ఎద్లు



ఆరు పళ్ల కేటగిరిలో ప్రథమ బహుమతిని అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, ఇతర అతిథులు

తెనాలి/కొల్లిపర: తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర–తూములూరు గ్రామాల మధ్య ప్రత్యేక ప్రాంగణంలో నిర్వహిస్తున్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, అన్నాబత్తుని సత్యనారాయణ, గుదిబండి వెంకటరెడ్డి స్మారక జాతీయస్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల బండలాగుడు బలప్రదర్శన పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. రెండోరోజు శుక్రవారం న్యూ కేటగిరీలో బండ లాగుడు ప్రదర్శన పోటాపోటీగా సాగుతోంది. సాయంత్రానికి ఎనిమిది విభాగాల్లో పోటీలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఈమని హరికోటిరెడ్డి, అల్లం బాపిరెడ్డి, చెంచల రామిరెడ్డి, ఈద హర్షవర్ధనరెడ్డి రెండోరోజు పోటీలను ప్రారంభించారు.

తొలిరోజైన గురువారం ఆరంభించిన ఆరు పళ్ల కేటగిరీలో పోటీలు రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగాయి. మొత్తం 19 జతలు ఈ కేటగిరీలో పోటీపడ్డాయి. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలేనికి చెందిన సిద్ధంశెట్టి సామ్రాజ్యం, కృష్ణాజిల్లా గన్నవరం మండలంలోని తెంపల్లి గ్రామానికి చెందిన జొన్నలగడ్డ దేవతాతరావుకు చెందిన ఎడ్ల జత నిర్ణీత సమయంలో 4304.4 అడుగుల దూరం బండలాగి ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. మొత్తం రూ.50 వేల బహుమతి నగదు అందుకున్నారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండల గ్రామం మద్దిరాల ముప్పాళ్లకు చెందిన పుచ్చకాయల శేషాద్రిచౌదరి, పల్నాడు జిల్లా వినుకొండ గ్రామంలోని మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, బత్తుల పద్మావతి యాదవ్‌లకు చెందిన ఎడ్ల జత 4156.2 అడుగుల దూరంలాగి రెండో బహుమతిని గెలుచుకుంది. రూ.45 వేల బహుమతిని స్వీకరించారు. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలంలోని సంతమాగులూరుకు చెందిన వజ్రాల తేజస్వినిరెడ్డి ఎడ్ల జత 3861 అడుగుల దూరం లాగి మూడో బహుమతిని గెలుచుకుంది. బహుమతి మొత్తం రూ.40 వేలు అందుకున్నారు. ఈ కేటగిరిలో మొత్తం 19 ఎడ్ల జతలు పోటీపడగా మొదటి 10 స్థానాలకు వరుసగా నగదు బహుమతులను అందజేశారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్‌కు చెందిన వైపీఆర్ బుల్స్ యేల్చుల పురుషోత్తమరెడ్డి ఈ విభాగంలో మొత్తం 10 బహుమతులకు గాను రూ.2.77 లక్షల నగదు బహుమతులను సమకూర్చారు. సాయంత్రం జరిగిన సభలో యేల్చుల పురుషోత్తమరెడ్డితో కలసి స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాసరావు గొచ్చిపాతతో కలిసి విజేత ఎడ్లజత పోషకులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో తిరుపతి శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల సీఈఓ తుమ్మల గోపాలరావు, పాలడుగు శ్రీనివాసరావు పాల్గొన్నారు. సభకు ముందు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, అన్నాబత్తుని సత్యనారాయణ, గుదిబండి వెంకటరెడ్డి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆరిగ చంద్రారెడ్డి, పార్టీ నేతలు భీమవరపు సంజీవరెడ్డి, బీ శివకోటిరెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, మర్రెడ్డి సాంబిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అద్దంకి బోసుబాబు, గుదిబండి కృష్ణకిశోర్‌రెడ్డి(కిట్టు), పచ్చారపు రమేష్, జొన్నల శివారెడ్డి, కొల్లి రాఘవరెడ్డి, అవుతు నగేష్‌రెడ్డి, మర్రెడ్డి విష్ణువర్ధనరెడ్డి పాల్గొన్నారు.



న్యూ కేటగిరీలో బండ లాగుతున్న ఎడ్ల జత

బాల్‌బ్యాడ్మింటన్‌లో ఏఎస్ఎన్ టీమ్ చాంపియన్



కాలేజి క్రీడాకారులతో ఎమ్మెల్యే శివకుమార్, రామ్‌చంద్, శేషగిరిరావు

తెనాలి: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్యాంపస్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ (పురుషుల) పోటీల్లో స్థానిక ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజి టీం చాంపియన్‌షిప్‌ను సాధించింది. పాతకమూరి సుందరరాజా మెమోరియల్ రోలింగ్ ట్రోఫీని, బంగారు పతకాలు అందుకుంది. కాలేజి జట్టులోని తోటకూర ఠాగూర్, విష్ణుమొలకల అనిల్, తాడికొండ దినేష్‌కుమార్, మంద ప్రవీణ్‌కుమార్, కోనంకి నికిల్‌బాబు, పెరవలి బాలరాజు, తాళ్ల హేమంత్‌కుమార్, భూపతి చిరంజీవి, బొలగాని పవన్‌కళ్యాణ్, వేల్పుల చిన్నలు అద్భుత ప్రతిభను కనబరచారు. వీరిలో తోటకూర ఠాగూర్, విష్ణుమొలకల అనిల్, మంద ప్రవీణ్‌కుమార్ ఈనెల13–17 తేదీల్లో కర్ణాటక రాష్ట్రం మంగళూరులో నిర్వహించనున్న అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే వర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం కాలేజిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులను ఏఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అభినందించారు. వీరితో కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్, వ్యాయామ అధ్యాపకుడు నల్లక శేషగిరిరావు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించండి

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్, ఏసీ గోపాలరావు

తెనాలి అర్బన్: పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. తెనాలి పురపాలక సంఘం, మలేరియా విభాగాల సంయుక్తంగా శుక్రవారం 27వ వార్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు మాట్లాడుతూ శుక్రవారాన్ని డ్రైడేగా పాటించాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వల వలన దోమల వ్యాప్తి పెరిగి వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. అనంతరం దానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, కమిషనర్ ఎం.జశ్వంతరావు, ఆరోగ్యాధికారి డాక్టర్ కె.హెలెన్ నిర్మల, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్.ఉమాకాంత్, మలేరియా సూపర్‌వైజర్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమాన్ని అందించిన ఘనత జగన్‌దే

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- 27వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి అర్బన్: అగ్రవర్ణాలలోని పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో సీఎం జగన్ అనేక పథకాలను ప్రవేశపెట్టి వారికి ఆర్థిక భరోసా కల్పించారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. 27వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని తెలియజేసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ దేశంలోని ఏ రాజకీయ పార్టీలు అగ్రవర్ణాలలోని పేదలను పట్టించుకున్న దాఖలాలు లేవని చెప్పారు. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి సంక్షేమ ఫలాలతో పాటు నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కూడా ఇచ్చినట్లు వివరించారు. 27వ వార్డులో ఎక్కువగా కమ్మ, కాపు, ఎస్సీ, మైనార్టీలు నివసిస్తుంటారని, వార్డులో ఇప్పటి వరకు రూ.23.63 కోట్ల సంక్షేమాన్ని అందించామని గుర్తు చేశారు. తొలుత మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావి ప్రశాంతి, 27వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు రావి రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, కౌన్సిలర్లు షేక్ దుబాయ్ బాబు, యాతాటి అనిల్, వీర్లపాటి విజయలక్ష్మి, షేక్ ఇస్మాయేలు, కో–ఆప్షన్ సభ్యుడు పెచ్చింగ్ సుభానీ, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల ఫెడరేషన్ డైరెక్టర్ కావేటి నిర్మల, స్థానిక నాయకులు నల్లగడ్డ రవిచంద్ర, బొంతగాని తిరుపతయ్య, మల్లిబోయిన చంద్రశేఖర్, కన్నె నరేష్, బండ్లమూడి నాని, కోగంటి మల్లిబాబు, మాదల భానుప్రసాద్, కోగంటి ఆషు, రావి శ్రీనివాసరావు, గండ్ల మోహనరావు, కట్ట బుల్లయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు బొల్లినేని బుజ్జి, గుర్రం హేమలత, బూరెల దుర్గ, షేక్ గఫూర్, అడుసుమల్లి శ్రీనివాసరావు, షేక్ మీరావలి, కావేటి ఈశ్వరరావు, అక్కిదాసు కిరణ్ కుమార్, కాళహస్తి భవాని, సయ్యద్ గౌస్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదలకు 'కుటుంబ డాక్టర్' ఎంతో మేలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు సుబ్బారావు, దిలీప్, భరద్వాజులు

తెనాలి టౌన్: గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు కుటుంబ డాక్టర్ విభాగం(ఫ్యామిలీ ఫిజిషియన్)తో ఎంతో మేలు అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్.వి.సుబ్బారావు తెలిపారు. రూరల్ మండలం కొలకలూరులోని పురవేదికపై సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ విభాగంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ దిలీప్, డాక్టర్ భరద్వాజ్ రోగులకు పరీక్షలు చేశారు. షుగర్, బీపీ, రక్త సాధారణ పరీక్షలు, ఊపిరితిత్తులు పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు మెరుగైన ఆరోగ్య అందించాలనే లక్ష్యంతో ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రతి నెల మొదటి శుక్రవారం పురవేదికపై వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జి.శ్రీనివాసరావు, లక్ష్మీప్రసన్న, ఎంఎల్‌హెచ్‌పి సుష్మరేచల్, ఏఎన్ఎంలు, శిరీష, గజలక్ష్మి, జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ శరత్ పాల్గొన్నారు.

ముఖ ద్వారంపై అక్షరాలను ధ్వంసం చేసిన వ్యక్తి అరెస్ట్

తెనాలి రూరల్: రోడ్డు ముఖద్వారంపై ఉన్న స్టీలు అక్షరాలను ధ్వంసం చేసి తీసుకెళ్లిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. తెనాలి మండలం అంగలకుదురులో సీసీ రోడ్డు నిర్మించి 'అన్నాబత్తుని శివకుమార్ ద్వారం' పేరిట ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేశారు. స్టీలు అక్షరాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి అన్నాబత్తుని సత్యనారాయణ పేర్లనూ ద్వారానికి ఏర్పాటు చేశారు. ఈ రెండు పేర్ల అక్షరాలను అంగలకుదురుకే చెందిన శరత్‌బాబు(ప్రస్తుతం వేజండ్ల గేటు వద్ద నివసిస్తున్నాడు) ఈ నెల 1వ తేదీ రాత్రి ధ్వంసం చేసి తీసుకెళ్లిపోయాడు. దీనిపై కేసు నమోదు చేసిన రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు నిందితుడిని గుర్తించి అక్షరాలనూ స్వాధీనం చేసుకున్నారు. స్టీలు అక్షరాలు కావడంతో అమ్ముకుందామన్న ఉద్దేశంతో నిందితుడు వాటిని తీసుకెళ్లినట్టు ఎస్ఐ తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

తెనాలి రూరల్: కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తెనాలిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం.. తుళ్లూరుకు చెందిన తాపీ మేస్త్రి నూర్‌బాషా జాన్‌సైదా(36)కు అంగలకుదురుకు చెందిన మీరాబీకి 2008లో వివాహమైంది. ప్రస్తుతం నాజరుపేటలో ఉంటున్నారు. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో భార్య ప్రవర్తనపై అనుమానంతో ఘర్షణ పడుతూ ఉండేవాడు. గతంలో రెండుసార్లు ఆత్మహత్యాయత్నం చేశాడు. శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు.

అన్ని జిల్లాల్లో వైఎస్సార్ హస్తకళల బజార్లు

హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్‌పర్సన్ విజయలక్ష్మి



తెనాలిలో పంచలోహ దేవతా విగ్రహాలను పరిశీలిస్తున్న విజయలక్ష్మి

తెనాలి: రాష్ట్రంలో వైఎస్సార్ హస్తకళల బజార్లను త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి చెప్పారు. సంబంధిత ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించామని, అనుమతులు రాగానే రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ప్రారంభిస్తామన్నారు. హస్తకళల బజార్లలో హస్తకళాకారులు నేరుగా వచ్చి తమ కళారూపాలను విక్రయించుకునే వెసులుబాటు కలిప్తామని చెప్పారు. హస్తకళాకారుల స్థితిగతులు, సమస్యల అధ్యయనం కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆమె శుక్రవారం గుంటూరు జిల్లా తెనాలి వచ్చారు. ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోని శ్రీప్రఖ్య శిల్ప విగ్రహశాలను సందర్శించారు. అక్కడ పంచలోహ విగ్రహాలను తిలకించారు. శిల్పి అక్కల రామలింగేశ్వర కుమార్‌తో మాట్లాడారు. తమ కార్పొరేషన్ ద్వారా వైఎస్సార్ హస్తకళల మహిళల స్వయం సహాయక గ్రూప్‌ల ఏర్పాటును ప్రోత్సహిస్తామని చెప్పారు. దీనివల్ల ప్రభుత్వ రుణాలను అందుకునే అవకాశం లభిస్తుందన్నారు. డెవలప్‌మెంట్ కమిషన్ ఆఫ్ హ్యాండీ క్రాఫ్ట్ వారు హస్తకళాకారులకు గుర్తింపు కార్డులు ఇస్తారని తెలిపారు. ఇలాంటి గుర్తింపు కార్డులు కలిగిన హస్తకళాకారులను ఫిక్కీ వంటి సంస్థలు విదేశాలకు పంపే అవకాశాలున్నట్టు చెప్పారు. ప్రస్తుతం లేపాక్షి షోరూంలు రాష్ట్రంలో 14, ఢిల్లీ, కోల్‌కత, హైదరాబాద్ నగరాల్లో మరో మూడు చొప్పున మొత్తం 17 ఉన్నాయని చెప్పారు. వీటిని మరింతగా విస్తరించాలనే యోచనతో ఉన్నామన్నారు. నెల్లూరు, ఒంగోలు, జమ్మలమడుగు దగ్గరి గండికోటతోపాటు చెన్నై, బెంగళూరులోనూ లేపాక్షి షోరూంలు తెరుస్తామని ఆమె వెల్లడించారు. విజయవాడ బాపు మ్యూజియంలో రెండో షోరూంను తీసుకొస్తామని చెప్పారు. విశాఖ, బెంగళూరులోనూ కొత్త షోరూంలు వస్తాయని వివరించారు. లేపాక్షి ద్వారా హస్తకళాకారులకు తగినంత ప్రోత్సాహం ఇస్తామన్నారు. రాష్ట్రంలో 10 లక్షల హస్తకళాకారులు ఉన్నారని చెబుతూ, వీరిలో చైతన్యం తీసుకు రావాలనేది ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయంగా చెప్పారు. వీరితో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ మెంబర్ బడిగించల చంద్రమౌళి, లేపాక్షి, గుంటూరు మేనేజర్ ఎం.ఎస్.కుమార్, ములకా వెంకటస్వామి, లేపాక్షి సిబ్బంది ఉన్నారు.

ఎస్‌బీఐ సేవా కేంద్రం ప్రారంభం

కొల్లిపర: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారుల సేవా కేంద్రాన్ని మండల పరిధిలోని మున్నంగి గ్రామంలో బ్యాంకు సర్వీస్ మేనేజర్ జి.మధు నాయక్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆరిగ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఎస్‌బీఐ బ్యాంకు వారు నూతనంగా ఏర్పాటు చేసిన సర్వీస్ పాయింట్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సర్వీస్ ప్రొవైడర్ ఒనుకూరి అరుణ్ కుమార్, రామిరెడ్డి పాల్గొన్నారు.

ఆ గళం వివాహ భోజనం

నేడు తెనాలిలో స్వరమాంత్రికుడు మాధవపెద్ది శతజయంతి వేడుక



ఘంటసాలతో మాధవపెద్ది సత్యం(ఫైల్)

తెనాలి: మాయాబజార్ సినిమాలో జనరంజక గీతం 'వివాహ భోజనంబు' పాట వినగానే నేపథ్య గాయకుడు మాధవపెద్ది సత్యం గుర్తుకొస్తారు. ఇప్పటికీ పెళ్లిళ్లలో ఆ పాట వినిపించని పెళ్లి క్యాసెట్ ఉండదంటే అతిశయోక్తి కాదు, రాక్షసుడి భీకరస్వరంతో పాడిన ఆ గళమే, గులాబి రేకంత మృదుత్వంతోనూ అలరిస్తుంది. ఆ స్వరమాంత్రికుడి శతజయంతి వేడుక శనివారం తెనాలిలో జరగనుండటం విశేషం. అంతర్జాతీయ నృత్య కళాకారుడైన మాధవపెద్ది సత్యం కుమారుడు, చెన్నైలోని శివ ఫౌండేషన్ నిర్వాహకుడు 'కలైమామణి' మాధవపెద్ది మూర్తి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఆలపాటి రాజా సహకారంతో సాయంత్రం 5 గంటలకు జరిగే శతజయంతి వేడుకలో ప్రముఖ సినీ నేపథ్యగాయని ఎస్.పి. శైలజ, ప్రముఖ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్‌కు మాధవపెద్ది సత్యం పురస్కారం ప్రదానం చేయనున్నారు. సభకు ముందు మాధవపెద్ది సత్యం గీతాలతో సంగీత విభావరి ఉంటుంది.

తెనాలి ప్రాంత ముద్దుబిడ్డ

మాధవపెద్ది సత్యం స్వస్థలం తెనాలి దగ్గర్లోని బ్రాహ్మణకోడూరు. బాల్యంలో పెద్దగా చదువు అబ్బలేదు. పన్నెండేళ్ల వయసుకే నాటకాల్లో వేషాలు వేయసాగారు. రాగతాళ జ్ఞానాలు తెలుసుకుని రంగస్థలంపై పద్యాలు పాడటం నేర్చారు. మంచి పర్సనాలిటీ, కంఠానికి నటనాసక్తి తోడవటంతో సినిమా రంగంకేసి చూశారు. ముంబయి వెళ్లి వై.వి.రావ్ సినిమా కంపెనీలో నెల జీతంపై చేరారు. రెండు సినిమాల్లో నటించాక మనసు మళ్లీ నాటకాలవైపు మళ్లింది. సంగీత దర్శకుడు సుబ్బరామన్ సలహాతో మకాం ముంబయి నుంచి చెన్నైకు మార్చారు. సుబ్బరామన్ సంగీత దర్శకత్వంలోనే లైలా మజ్ను సినిమాలో తొలి పాట పాడే అవకాశం లభించింది. అప్పట్నుంచి వెనుదిరిగి చూడలేదు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడం, మలయాళం, సింహళంలో ఆరువేలకు పైగా పాటలు పాడారు. కొసరాజు రచించిన గీతం 'అయ్యయ్యో...చేతిలో డబ్బులు పోయెనే' పాట సత్యం స్వరంలో ఆబాల గోపాలాన్ని నవ్వించింది. రాముడు భీముడు సినిమాలో 'సరదా సరదా సిగిరెట్టు..ఇది దొరల్ తాగు బల్ సిగరెట్టు' పాట ఎంత హిట్టనేది అందరికీ తెలిసిందే. వినూత్నమైన తన గానంతో సినిమా పరిశ్రమలో దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరించిన మాధవపెద్ది సత్యం తన 78 ఏళ్ల వయసులో 2000 సంవత్సరం డిసెంబరు 18న చెన్నైలో కన్నుమూశారు. తండ్రి రుణం తీర్చుకునేందుకని మాధవపెద్ది మూర్తి తన తండ్రి సత్యం, తల్లి ప్రభావతి పేరిట సంగీతం, ఇతర కళల్లో ప్రముఖులకు ఏటా స్మారక అవార్డులను ప్రదానం చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ అవార్డును అందుకున్నవారిలో వెంపటి చినసత్యం, డాక్టర్ బాలమురళీకృష్ణ, ఎంఎస్ విశ్వనాథన్, పీబీ శ్రీనివాస్, పి.సుశీల, ఎస్.జానకి, కె.విశ్వనాథ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, విద్యాసాగర్, సింగీతం శ్రీనివాసరావు ఉన్నారు. ప్రస్తుతం శతజయంతి వేడుకను స్వస్థలమైన తెనాలిలో నిర్వహించేందుకు మాధవపెద్ది మూర్తి నడుంకట్టారు.

ఆటలతోనే ఆరోగ్యం

ఫిరంగిపురం: విద్యార్థులు ఆటలు ఆడటం ద్వారా ఆరోగ్యం చేకూరుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని అల్లంవారిపాలెం వసంతనగర్ జెడ్పీ పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్లే గ్రౌండ్‌కు వెళ్లే రోడ్డు బాగాలేదని, గ్రౌండు చుట్టూ ఫెన్సింగ్, క్రీడాపరికరాల కోసం జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనాకు తెలియజేసి వసతుల కల్పనకు కృషిచేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎనిమిదో తరగతి చదివే విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశంతో వారికి ట్యాబ్‌లు అందజేస్తున్నారని చెప్పారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జెడ్పీటీసీ సభ్యురాలు డి.కత్తిరేణమ్మ, ఎంపీపీ షేక్ షహేలానర్గీస్, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోషకాహార లోపంతో పలు సమస్యలు

ఫిరంగిపురం: పోషకాహారం తీసుకోవడం ద్వారానే గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యం చేకూరుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు డి.కత్తిరేణమ్మ అన్నారు. మండలకేంద్రంలోని శాంతిపేట రెండో వార్డులో అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోషకాహార లోపం వల్ల ఎన్నో సమస్యలు వస్తాయని దాని నివారణకు ఆకుకూరలు, కోడిగుడ్లు, పాలు, పండ్లు, పోషక విలువలతో కూడిన చిరుధాన్యాలు తీసుకోవాలని చెప్పారు. ఇంటిలో ఉండే వస్తువులతో పోషక విలువలు కలిగిన ఆహారం ఎలా తయారు చేసుకోవాలో అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు. అనంతరం ఫ్రైడే–డ్రైడేలో భాగంగా కాలనీలో ఇంటింటికి తిరిగి పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రియదర్శిని అధ్యాపకుడికి డాక్టరేట్



తెనాలి టౌన్: తెనాలి సమీపంలోని చింతలపూడిలోని ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి లలిత్‌బాబు డాక్టరేట్ అందుకున్నారు. ఇటీవల గోవాలోని రాడిసన్ హోటల్‌లో నిర్వహించిన డాక్టరేట్ ప్రదానోత్సవంలో సీఎం నుంచి డాక్టరేట్ అందుకున్నట్లు లలిత్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ లలిత్‌బాబును యాజమాన్యం, అధ్యాపకులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో కాలేజ్ కమిటీ చైర్మన్ చందు రామారావు, సెక్రటరీ చందు విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీనారాయణ, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ విష్ణు, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, సివిల్ విభాగాధిపతి కె.కిరణ్ కుమార్, జీవన్‌కుమార్, శివనాగేశ్వరరావు, చందు పోలీస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.